# మళ్లీ పెళ్లి



'కోకిలపిల్లకేం తెలుసు ఉండేల్ దెబ్బ' అని మామయ్య గుడ్లెర్రచేస్తూ తనే ఏదో పెద్ద ఢక్కామొక్కీలు తిన్నవాడికిమల్లే, చదివే పేపర్ని ఝుళిపించి మునివేళ్ళతో పట్టుకొని, మందపాటి నల్లఫ్రేము కళ్ళజోడును రెండోచేత్తో టక్కుమని తీసి నాకు గట్టిగా బుద్ధిచెప్పాలన్నట్టుగా అదోపోజులో నుంచున్నాడు. రెండుచేతుల్తో కాఫీతీసుకు వస్తున్న మా అత్తమ్మ మళ్లీ ఏదో చెలరేగబోతోందని గ్రహించి, ఏమిటో విడిసంగతి గట్టిగా తేల్చుకోవాలని వాళ్ళన్నయ్యకు వకాల్తా యిచ్చి ప్రక్కనే నుంచున్న, మా అమ్మనుచూసి, 'ఏమిటన్నట్లు' కనుబొమలతో అడిగింది. 'ఇంకేముంది...అదే' అన్నట్లు తలత్రిప్పగా 'సరే' అన్నట్లు రెప్పలు వాల్చి టేబులుమీద కాఫీపెట్టి వెళ్ళిపోయింది.

కాఫీత్రాగి సావధానంగా నా సంగతి తేలవాలని కాబోలు పేపరు కుర్చీలో పారేసి కప్పు అందుకొని కాఫీ చప్పరించి 'దీంట్లో పంచదార తగలెయ్యలేదేమే!' అని వంటింట్లో, మా అమ్మకు తనకు కప్పుల్లో కాఫీపోసుకుంటున్న మా అత్తమ్మ గుండెలదిరేట్లు అరిచాడు. వెంటనే 'ఖంగు'మని వంటింట్లో ఏదో మోతయింది. మాఅమ్మవెళ్ళి పంచదార తీసుకువచ్చి రెండు గ్లాసుల్లోనూ పంచదారవేసి చెంచా మామయ్య గ్లాసులో వదలి డబ్బా మూతపెట్టుకుంటూ వెళ్ళింది.

మామామయ్య 'సీరియస్ నెస్'ను గ్రహించనట్లు ఇవన్నీ పరిశీలిస్తోంటే కళ్ళుమండి కాఫీ తీసుకోవేం అని లెంపకాయ కొట్టినట్టుగా అన్నాడు.

తాపీగా 'తీసుకుంటున్నాగా' అంటూ కప్పుతీసుకొని వాకిలి గేటువంక చూస్తూ కాఫీ త్రాగటంతో మామయ్య కళ్ళు మరీ మండిపోయింది.

అలా నావంకే చూస్తూ కాఫీ త్రాగేసి కప్పు టేబులుమీదపెట్టి 'ఎన్నివిధాల చెబితే ఏం దున్నపోతుమీద వర్షంకురిసినట్లు' అని పేపరు తీసుకొని నాతో మాట్లాడటమే అసహ్యమన్నట్లుగా తన గదిలోకి వెళ్ళిపోయాడు.

---

నందివాడ వెంకటరామయ్య

మా అమ్మ వంటింట్లోంచి వరండాలోకి వచ్చి కేసు విచారణ ఆగిపోవటం చూచి వాళ్ళన్నయ్య గదిలోకి వెళ్ళి 'ఏరా వినుస్నాడు' అని నెమ్మదిగా వ్యవహారాన్ని కదిపింది.

'ఏమంటే నాకెందుకు పోతేపొమ్మను — మద్రాసే పోతాడో బొంబాయే పోతాడో — వచ్చేపాట్లు ముందుగానీ తెలిసిరావు వాడికి. వెధవ సినిమాలు — ఇదిగో గట్టిగా చెప్తు — వాడు నామాట కాదని సినిమాల్లోకి పడితే వస్తులు పడుకుంటున్నా కాని డబ్బుపంపనని ఏమిటో వెధవెళ్ళి బావుకునేది—నిక్షేపంలాంటి ఉద్యోగాన్ని కాలదన్ని వెళ్ళిన సుబ్బారావు చూడరాదూ — ఫోరుమంటూ డొక్కలు ఎండగట్టుకొని లెంపలేసుకొని తిరిగివచ్చాడు. అయినా అప్రదిష్టపని బి. ఏ., చదివి వేషాలేయటం ఏమిటి? ఇదిగో నీతో కూడా చెబుతున్నా — వాడు నాటకాల్లోనూ సినిమాలలోనూ వేషాలేస్తే నా కూతుర్ని కూడా యివ్వను.'

'నీ కూతుర్ని యివ్వకపోతే వాడికి పెళ్ళి కాదురా! — ఏదో నచ్చచెప్పి వెళ్ళకుండా చూడరా అంటే అలా మండిపడతా వేమిటి— కాస్త నెమ్మదిగా చెప్పి ఆపరా.'

'ఏం నెమ్మదిగా చెప్పటం — చెప్పలా(?) కాలేజీలో నాటకాలు వేస్తోంటే—అబ్బాయి ప్రయిజులు తెస్తున్నాడని ఉబ్బితబ్బిబ్బయ్యావు. ఆ అలుసు చూసుకొని వాడు వీధి నాటకాలకు కూడా తయారయ్యాడు — ఇక రేపట్నుంచీ పాతగోడలమీద, చెత్తకుండీల మీద, జట్కా బండ్లమీద కూడా అబ్బాయి మొఖం కనబడుతుంది — దాంతో మరీ ఆనందంగావుంటుంది. ఛీ! నన్ను చూసి ఇంకా ఎవరూ క్రింద ఉమ్మెయ్యరు!—'

'ఏరా యిక నీమాట నీకేనా' అంది అమ్మ ఇవతలికొచ్చి, ఆఖరిసారిగా.

'ఏలాగమ్మా వెళ్ళకపోతే — రమ్మని మద్రాసు నుండి టెలిగ్రాం వచ్చింది. స్నేహితులందరూ వీడ్కోలు విందుకూడా చేశారు, వెళ్ళకపోతే బాగుంటుందా?' అని బెడ్డింగు చేత్తో పుచ్చుకున్నాను.

"ఇక నీ యిష్టం— చెప్పేవాళ్ళెవరూ లేరుగదా" అని కంట నీరు పెట్టుకుంది.

"సంతోషంగా పంపమ్మా" చేతి రుమాలతో కళ్ళు తుడిచి పాదాలకు నమస్కారం పెట్టి వీధి గుమ్మంవైపు రెండడుగులు వేసేసరికి ఛాయ కాలేజీ నుండి పుస్తకాలు పుచ్చుకొని రిక్షా దిగింది.

"బావ చేతిలో బెడ్డింగు చూసి, "బావ" అని మాత్రం అనగలిగింది.

"ఆ వెళ్తున్నా. ఇక దిగ్విజయం. నువ్వు ఎదురొచ్చావు"

ఛాయ దిగిన రిక్షాలోనే బెడ్డింగు పెట్టి రిక్షాలో కూర్చొని "వెళ్తొస్తా ననటానికి" తలవంచేసరికి ఛాయ ప్రక్కనే నుంచుంది.

"వెళ్తొస్తాను ఛాయ"

"తప్పదా బావా, నేను జ్ఞాపకముంటానా మద్రాసులో"

"నువ్వు ఛాయవి. ఎలా మర్చిపోతాను. స్టేషన్‌కి పోనియ్యి.

ఇదుగో ఛాయా! బావ బెంగలో పడి చదువుకి స్వస్తి చెప్పేవు! బి. ఎస్‌సి. ఫస్టున రావాలి."

"ఎం. ఎస్‌సి. మద్రాసులోనే చదువుతా బావా"

"ఓ! దగ్గరుండి చెప్పిస్తాగా!" రిక్షా కదిలిపోతోంది. ఛాయ చూస్తుండగానే సందు మలుపు తిరిగిపోయింది.

ఛాయ అలాగే నుంచుంది. రిక్షా వెళ్ళిన వైపే శూన్యంగా చూస్తోంది. అప్పుడే బావ రైలు ఎక్కి మద్రాసులో దిగినట్టు, ఏదో చేస్తున్నట్టు, బావ ఎవరో అమ్మాయి కౌగిలిలో చిక్కుకుపోయినట్లు, తెరమీద బొమ్మల్లాగా గిరగిరా తిరిగిపోతోంటే కళ్ళలో నీళ్ళు గిరగిర్లాడి గిరుక్కున తిరిగి గేటు వేసుకొని లోపలికి వెళ్ళిపోయింది.

మద్రాసులో రైలు దిగగానే స్టూడియో నుండి పంపిన కారు స్టేషన్‌వద్ద సిద్ధంగా వుంది. సరాసరి స్టూడియోకే వెళ్ళాను. డైరెక్టరుగారు సిగరెట్టు దమ్ము గుమ్ముగా కొడుతూ ఏదో ఆలోచనలో నిమగ్నమైన పోజులోంచి తెప్పరిల్లుకుంటూ కూర్చోమని చెప్ప వలసిన విషయాలు నాలుగూ చెప్పి వారం రోజులలో సెట్టు పూర్తవుతుందని వెంటనే షూటింగు మొదలుపెడతాం అని చెప్పారు. ఇంతలోనే చిన్ననాటి స్నేహితుడు రామం వచ్చాడు అక్కడికి ఏదో ఫైలు పుచ్చుకొని. తాత్కాలికంగా రామం ఇంట్లోనే మకాం పెట్టాను.

ఆ పిక్చరు సంవత్సరాదికి రిలీజు చేయాలని షూటింగు త్వరత్వరగా సాగిపోతోంది.

ఒకరోజు షూటింగులో హీరోయిన్ చేతులలో బంధింపబడటం స్పృహతప్పి ఛాయ కౌగిలనుకొని 'ఓవర్ ఏక్షన్' చేయటం, డైరెక్టరు 'కట్' అంటం జరిగింది.

ఆ మర్నాడే ఛాయవద్దనుండి బి. ఎస్‌సి. పరీక్షలు అయిపోయినట్లు, వాళ్ళ నాన్న ఏదో సంబంధం నిశ్చయిస్తున్నట్లు 'ఎక్స్‌ప్రెస్' డెలివరీ కవరు వచ్చింది.

సినిమా షూటింగుకూడా తన ఆత్మకథను 'పేరలల్'గా నడుస్తోంది.

మర్నాడు షూటింగులో ఘట్టం అదే తన ప్రేయసినుండి వేరే పెళ్ళికి లగ్నాలు నిశ్చయింపబడుతున్నాయని వచ్చిన ఉత్తరాన్ని చదువుకొని విషాదంగా పోజు పెట్టి, వెంటనే తన ప్రేయసివద్దకు వెళ్ళేందుకు రైలుఛార్జీలు లేక దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు 'క్లోజప్' షాట్‌కి పోజు పెట్టాలి.

తీసే పిక్చరు కామెడీ. తన ప్రేయసిని నవ్వించటం డైరెక్టరు భారం. కాని తన ఆత్మకథలో భారం వహించేవారు ఎవరూ లేరు. అదీగాక తనకథ కామెడీయో ట్రాజెడీయో తుదివరకుగానీ తెలిసిరాదు.

ఎవైతేనేం నా ఆత్మకథకు భగవంతుడే డైరెక్టరుగా వున్నప్పుడు సాధారణంగా కామెడీ చేయటమే ఆయనకు అలవాటు. కానీ పిక్చరు ఛాటీగా సాగిపోతుంటే ఇప్పుడు ఇంటికి వెళ్ళివస్తానంటే నన్ను వదుల్తారా? వదలరు.

ఇంతలోనే అసిస్టెంటు డైరెక్టరు రామం వచ్చాడు. నా మొఖం చూసి 'శ్రద్ధంటే అలా వుండాలి. రేపటి షూటింగుకి రిహార్సల్సు చూసుకుంటున్నావా అన్నాడు.'

'దద్దాం—పో' కాదురా నాయనా అసలు కథ ఇదని వివరించాను.

రామం వెంటనే స్టోరీఫైలు తీసి 'కథలో హీరోయిన్ హీరోవద్దకు పారిపోయి వచ్చింది నగలతో సహా. అలా రావచ్చునేమో నీ ప్రేయసి' అన్నాడు.

'అక్కడ డైరెక్టరూ రైటరూ మార్గమధ్యంలో ఏ పోకిరి వెధవా వెంటబడనీయకుండా, అంత బొంబాయినగరంలోనూ ప్రియుణ్ణి వెదికిస్తున కలిపే భాగం వారిదని హామీ వహించారు కాబట్టి హీరోయిన్ బయలుదేరింది. కానీ ఇక్కడ అటువంటి హామీ ఏమీ లేదే! అదిగాక ఛాయ చాలా భయస్తురాలు. నేను వెంటవుంటేనే బయలుదేరి వస్తుంది.'

రామం సిగరెట్టు ముట్టించి ఏదో ఐడియా వేస్తున్నాడు. ఐడియా పూర్తి కాకుండానే టెలిగ్రాం వచ్చింది ఛాయవద్ద నుండి.


చిటిక వేసి చెప్పాను ఛాయ బయలుదేరి వస్తోందని స్టేషన్‌కు వెళ్ళాలనీ.

ఉదయమే స్టేషన్‌కి వెళ్ళి ఛాయని

ఒకాయన హోటలుకెళ్లి సర్వర్‌ని "ఏమున్నాయి" అని అడిగాడు. ఉన్న పదార్థాల లిస్టు చదివేశాడు సర్వర్.

"ఒక్కటీ సరైంది లేదే మయ్యా. మేనేజర్ని తీసుకురా" వెంటనే సర్వర్ ఇలా అన్నాడు నిర్లిప్తంగా:

"చట్నీతోనా, సాంబార్‌తోనా సార్?"




ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్:
మెసర్స్. స్వతంత్ర ఏజన్సీస్,
గాంధీనగర్ :: విజయవాడ-2.

# మళ్ళీ పెళ్ళి

టాక్సీలో తీసుకువచ్చాను.

తరువాత కార్యక్రమం!

వెంటనే రిజిస్ట్రాఫీసుకు వెళ్ళి వివాహమనే అడ్డును కాస్తా తొలగించుకున్నాము. ఇప్పుడు కాస్త ఊపిరి పీల్చగలిగాను. ఇక మామయ్య వచ్చినా భయం లేదు:

ఛాయ ఏదో భయం భయంగానే వుంటోంది. ఛాయకు ధైర్యం చెబుదామంటే, మామయ్య తలపుకు వచ్చినప్పుడల్లా నేనూ త్రుళ్ళిపడుతూనే వున్నాను. ఎలాగో అలా ధైర్యం తెచ్చుకొని, భయాన్ని దిగమింగుకుంటూ

'మీ నాన్నంటే ఎందుకంత భయపడతావు' అని మొదలుపెట్టా.

'నువ్వెందుకు బావా అలా ఖంగారు పడుతున్నావే పొద్దుణ్ణించీ'

'ఏఁవ్వే నాకు ఖంగారేమిటి—మనం చేసింది ఏమైనా తప్పుపనా?'

'మా నాన్న ఇక్కడకు వస్తాడేమో అని భయంగా వుంది!

'నాకూ అదే...ఏమిటో...అలాగే... భయం...భయంగా వుంది!'

'మంచి ధైర్యస్తుడివి బావా' అని చిలిపిగా నవ్వింది.

'నాకు భయమేమిటి ఏదో సరదాగా అలా ఏకు చేస్తున్నా గానీ' అంటూ ఆ లేత చెంపమీద ఒక చిరుదెబ్బ కొట్టాను.

సిగ్గుతో తల త్రిప్పుకొని కిటికీలోంచి బయటకు చూస్తూ అమాంతంగా 'బావా' అని కౌగలించుకుంది.

'ఏమిటీ అఘాయిత్యం' అంటూ కిటికీలోంచి చూద్దునుగదా, ఇంకేముంది మా మామయ్య రానే వస్తున్నాడు.

'ఛా...యా—ద-ద-ఛాయా, ఆ వచ్చేది మీ నాన్నేనా అలా వస్తున్నాడే ఉగ్రనరసింహస్వాములే—తలుపులు మూడా బార్లగా తీసున్నాయ్!'—

'మా నాన్నే కాదండీ మా అమ్మా మీ అమ్మా కూడా వున్నారు ఆయన వెనకాలే'

'చచ్చాం ఫో—తలుపులు వేసిరా'

'ఏమో బాబూ మీరే వేసిరండి'

'చెప్పినమాట వినాలి—వేసిరా' మా మామయ్య గుమ్మంలోకివచ్చి డోరు నెంబరు చూసుకుంటున్నాడు.

'చచ్చాంరా నాయనా' ఛాయని పట్టుకొని గబగబా ఎక్కడకో లోపలి గదిలోకి తరారయ్యి మెమ్మదిగా తొంగిచూస్తున్నాను.

మామయ్య ఆ ఇంట్లో నా ఫొటో వుండటం చూచి దృఢపరచుకొని 'ఒరేయ్—

డిస్మెంసాల్
కుసుమ, బహిష్టు నొప్పులకు
అద్భుతముగా పనిచేయును
వివరములకు — AGENTS
R.K.BROTHERS
4/27. RAJAHMUNDRY

కుమారి మాత్రలు (Regd)
ఋతుకాలములో అనేక బాధలుపడే స్త్రీలకు అనుకూలమైన ఔషధం సాదా రు. 3. స్పెషల్ రు. 5. ఎక్స్ట్రా స్పెషల్ రు. 8. పెద్ద మందుల షాపులన్నింటిలో దొరుకును.
P. Devee & Co.. (AP) Calcutta 40

# ★ మళ్ళీ పెళ్ళి ★

వీరా' అని ఫిస్టల్ దెబ్బలాగా కేక వేశాడు.

ఛాయని లోపల వుంచి గుటకలు మ్రింగుతూ,

'ఏం మామయ్యా! ఎక్కడనుంచి రావటం.'

'ఇంటివద్దనుంచే—ఇలా కూర్చో' - ఏదో మొదలుపెట్టబోతున్నాడు.



చిత్రం: "వైరం", మద్రాసు.

'నాకేం తెలియదు మామయ్యా' అని నోరు జారబోతున్నా.

ఇంతలోనే మా అత్తయ్య అందుకొని 'ఉండండి అంతా హడావిడి కొంత స్తిమితంగా చెప్పవచ్చులెండి' అని అదిలించింది.

ఎందుకనో అంత సీరియస్ మామయ్య దిగజారి గుటక మ్రింగి ఊరుకున్నాడు.

'ఉండు కాళ్ళు కడుక్కో నీళ్ళు తీసుకువస్తా'నని లోపలికి వెళ్ళి ఛాయవున్న గదికి తాళంపెట్టి నీళ్ళు తీసుకువచ్చి యిచ్చాను.

ప్లాస్కులో కాఫీ ముగ్గురికీ యిచ్చి స్తిమితంగా కూర్చున్నాము. మా అమ్మ, అత్తయ్య ఇల్లు చూచేవారులాగా లోపలికి వెళ్ళి నన్ను నెమ్మదిగా పిలిచారు.

మా అమ్మ అడగలేక అడగలేక

'ఛాయ ఇక్కడకు వచ్చిందిరా?' అని అడిగింది.

నా కాళ్ళు చల్లబడ్డాయ్, కళ్ళు కంగారు తింటున్నాయ్.

'ఛాయా—ఇక్కడకు రావట మేమిటమ్మా—ఏం ఇంటివద్ద లేదు!'

మా అమ్మ తెల్లబోయి 'ఇక్కడకూ రాలేదు!' అంది.

మా అత్తయ్య నోట్లో గుడ్డ కుక్కొని కుళ్ళిపోతోంది. 'ఇంకా ఒక చేరావటం నాకూతుర్ని ఏ నూతిపాలో గోతిపాలో చేశారు' భావురుమంటూ మామయ్యదగ్గరకు వెళ్ళింది.

'నువ్వు నోరుముయ్యి. నీ ఏడుపుతో నన్ను కంగారు చేస్తున్నావ్' అంటూ మామయ్య మా అత్తయ్యని ఓదార్పుగా కసిరాడు.

మా నూతనదంపతుల్ని ఆశీర్వదించటానికి మా డైరెక్టరుగారు ప్రొడ్యూసరుగారు టాక్సీలో ఫోటోగ్రాఫర్ని వెంటబెట్టుకుని మరీ దిగారు. దానివెనకాలే సినిమా బృందమంతా నాలుగు టాక్సీల్లోదిగారు.

మా డైరెక్టరుగారు నూతన దంపతులకి మా అభినందనలని ప్రొడ్యూసరుగారిచేతికి పెద్దబుట్టలోంచి రెండు దండలు తీసి యిచ్చారు!

ప్రొడ్యూసరుగారు చిరునవ్వుతో నా మెళ్ళో దండవేసి రెండోదండ చేత్తో పుచ్చుకున్నారు.

'చచ్చాంరా నాయనా—' మా మామయ్య మొఖం చూశా తెల్లబోయి నోరు తెరచి చూస్తున్నాడు. నెమ్మదిగా లోపలికివెళ్ళి తాళంతీసి ఛాయను ఇవతలకు తీసుకువచ్చా.

ఆమె మెళ్లో దండవేసి ఆశీర్వచనం పూర్తి చేశారు ప్రొడ్యూసరుగారు. మా మామయ్య నోటినుండి ఏ అశుభదీవన వస్తుందో అని చెవులు నిక్కబొడుచేవుంచాను.

మామయ్య ఇంకా తన నిశ్చేష్టత నుండి తేరుకోలేదు.

నెమ్మదిగా ప్రొడ్యూసరుగారికి మామయ్యను 'ఇంటరీడ్యూస్'చేశా. ప్రొడ్యూసరుగారు సవినయంగా నమస్కారాలర్పించారు. తప్పనిసరిగా నమస్కారమని బలవంతంగా చిరునవ్వొకటి నవ్వాడు మామయ్య.

'అమ్మయ్యా' చిరునవ్వు నవ్వులోంచే మామయ్య మొఖం ఎంతో అందంగా వుందనిపించింది. పనిలోపని దంపతులిద్దరం మామయ్య కాళ్ళమీద పడ్డాం.

మామయ్య మండిపడి 'వీల్లేదు—మళ్ళీ పెళ్ళిజరగాల్సిందే' అంటూ చరచరా లోపలికి వెళ్ళిపోతున్నాడు.

రాము మామయ్యను ఆపి 'మీరు వీల్లేదన్నా చెల్లదండీ రిజిస్టరు మేరేజి—ఇద్దరి సమ్మతంమీదనే జరిగింది.'

'ఎందుకు చెల్లదు—ఎలా చెల్లదో చూస్తాను. రిజిస్టరు మేరేజి చేసుకోటం మా ఇంటా వంటా లేదు. యథావిధిగా ఈ పెళ్ళి మళ్ళీ జరుపుతాను. లగ్గాలు పెట్టించి' గుడ్లు పెద్దవిచేసి రామాన్ని మింగేసేవాడులాగా అన్నాడు.

'చచ్చాంరా నాయనా' టపాకాయలాగా పేలిన నాగుండెకాయ మంత్రజలంతో కూడుకున్నట్లయింది.

చరచరా ఛాయను తీసుకొని ఇంటికి వెళ్ళిపోయాడు. రెండురోజుల్లో లగ్గాలు నిశ్చయించి టెలిగ్రాంకొట్టాడు. ప్రొడ్యూసరుగార్కి డైరెక్టరుగారికి ఛాయకూ నాకూ శుభముహూర్తాన స్వగృహంలో వివాహమని ఆహ్వానాలు పంపాడు మామయ్య. అందరం కలసి మేళతాళాల మోతలో ఛాయకు నాకు మామయ్యచేసే 'మళ్ళీ పెళ్ళి'కి ఘనంగా తరలివెళ్లాం. ★

---

రాము: 'ఏమిట్రా ఆ యెదురింట్లో పోట్లాట?'

గోపీ: 'ఏమీ పోట్లాట కాదు. ఆ యింటాయన తనతో తనే మాట్లాడుకుంటున్నాడు.'

రాము: 'మరి ఏమిటా అరపులు'

గోపీ: 'ఏం లేదు. ఆయనకు చెవుడు.